
**1986 దీపావళి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ**

# క్యాల్‌క్యులేటరు


ఇంగువ అన్నపూర్ణ



ఉదయం పదిగంటల సమయం. ఆఫీసులు బద్ధకంగా కళ్ళు తెరిచి ఉద్యోగులను ఆహ్వానించే వేళ కూడా అదే. పది గంటలు కొట్టిన అయిదు నిముషాలకు గుమాస్తాలు, వాళ్ళొచ్చిన పది నిముషాలకు ఆఫీసర్లు ఆ ఆఫీసు ఆవరణలోకి అడుగు పెట్టారు. అందరూ లోపలికి రాగానే వాళ్ళ వాళ్ళ సీట్లలో సర్దుకుని ఫైళ్ళు తెరిచి మధ్య మధ్య మెయిన్ గేటు వైపు బిక్కు బిక్కుమని చూస్తున్నారు.

మిగతా ఆఫీసుల్లో మాదిరి ఎవరూ ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకోటంకానీ, రాగానే కాంటీన్ కెళ్ళటం కానీ చెయ్యక పోవటం చూసాక నాకు చాలా ముచ్చటేసింది అక్కడి డిసిప్లిన్‌కి.

ఇంతలో గేటు వాచ్‌మెన్ తుపాకి ఎత్తి పట్టుకుని బూట్లు చప్పుడయ్యేలా అటె న్షన్‌లో నిలబడి సెల్యూట్ చేసాడు. అప్పుడు అందరికీ తెల్సినట్లుంది వచ్చిం




దేవరో'. గుస గుసలు బయలుదేరాయి 'యముళ్లాడొస్తున్నాడు జాగ్రత్త' అని.

యముళ్లాడన్న మాట వినపడగానే నాకెందుకో వెన్నులో సన్నగా వణుకు మొదలయింది. అరిచేతుల్లో చెమట పట్టేసింది. మొహంలో కంగారు కనపడకుండా వుండటానికి రుమాలుతో మొహం తుడుచుకున్నాను. రెణ్ణిముషాలకు ఎదురు చూసిన ఆ ఆకారం లోపలికి వచ్చింది. తలెత్తి ఓరగా చూసాను. అమ్మయ్య ఫరవా లేదు. వాళ్ళనుకుంటున్నంత భీకరంగా ఏం లేదు. కాస్త స్తిమితపడింది ప్రాణం. జనరల్ మేనేజరు (వాళ్ళ పరిభాషలో యముడు) స్టాఫ్ అందరినీ అనుమానంగా చూసుకుంటూ తన కాబిన్‌లోకి నడిచాడు. అతను వెళ్ళిన వైపే చూసిన నాకు జనరల్ మేనేజరు కాబిను బయట రాసి వున్న అతని పేరు కనపడింది. యస్. సర్మరాజ్ అని. జి.యం ది ఏ.పి. సౌండు ప్రూఫ్ గది అని గ్రహించాను.

ఒక్కొక్కరికి జి.యమ్ నించి పిలుపొస్తోంది. వరుసగా అందరు లోపలికి వెళ్ళొస్తున్నారు. వచ్చి వాళ్ళ సీట్లలో కూలబడుతున్నారు. అందరూ తలలు వంచి టేబిలు సొరుగులోంచి కాపీలు తీసుకుని, కొందరు ఎక్కాల పుస్తకం తీసుకొని చదవటం, వ్రాయటం చేయసాగారు.

ఇదంతా నాకు చాలా ఆశ్చర్యంగా కపిపించింది. సంగతి ఏమిటా అని ప్యూన్‌ని పిలిచి అడిగాను.

"మీ కెందుకు సార్. ఇదంతా ఇక్కడ రోజూ ఒక గంట జరిగే భాగోతమే. మీరు మీ పని చూసుకుని వెళ్ళండి. ఒక గంట దాకా ఎవరూ మాట్లాడరు మీతో. మేనేజరుగారు పన్నెండు గంటలకు గానీ మిమ్మల్ని పిలవరు'' అనేసి వెళ్ళిపోయాడు. పొగరుబోతు వెధవ. సమాధానం చెప్తే వీడి సొమ్మేం పోతుందో!

నాలో క్యూరియాసిటీ పెరిగి పెరిగి కడుపుబ్బరం మొదలైంది. వెంట తెచ్చుకున్న మేగజైను తిరగేస్తూ కూర్చున్నానే కానీ నామనసు దాని మీద లేదు. నేను ఈ ఆఫీసుకి స్టేషనరీ ఆఫీసు ఎక్విప్‌మెంటు పర్చేజ్ ఆర్డరు కోసం వచ్చాను. ఈ రోజు ఆర్డరు దొరుకుతుందో లేదో అనే టెన్షన్ ఒకవైపు, వాళ్ళ వింత ప్రవర్తన ఒక వైపు నన్ను బాధిస్తోంది.

కొంత మంది చూచి వ్రాత రాస్తున్నారు. కొంతమంది కాపీలు ముందేసుక్కుని లెక్కలు చేస్తున్నారు. కొంత మంది ఎక్కాలు బట్టీ పెడుతున్నారు. నా కిదంతా పెద్ద తమాషాగా కనిపిస్తున్నది.

సరిగా పదకొండు గంటలకు స్టాఫ్ అందరికీ టీ సర్వ్ చేయబడింది. అప్పుడు వినపడింది పాము బుస కొట్టిన ధ్వని. భయంతో బిగుసుకు పోయాను. తలెత్తి భయం భయంగా అందరి వైపు చూసాను. వాళ్ళంతా మామూలుగానే వున్నారు. అందరూ ఒక్కసారి గాలి పీల్చి వదలటం వలన అలాంటి శబ్దం వచ్చిందని గ్రహించటానికి రెండు నిముషాలు పట్టింది నాకు.

అదే సమయంలో ప్యూను వచ్చి ''మిమ్మల్ని అసిస్టెంట్ పర్చేజ్ ఆఫీసరుగారు పిలుస్తున్నారు'' అని చెప్పగానే రిలీఫ్ లాంటిది కలిగింది నాకు. 'ఇంతసేపు పనిలేకుండా కూర్చోటం కూడా బాధల్లో ఒకటి' అనుకుంటూ అసిస్టెంట్ పర్చేజ్ మేనేజరు రూమ్ వైపు కదిలాను.

అసిస్టెంట్ పర్చేజ్ మేనేజరు రూమ్ బయట అతని పేరు రాసుంది-మిస్టర్ సింగినాదం ఎమ్.ఏ. అని. సింగినాదం వయసు దాదాపు ముప్ఫయ్యయిదు వుంటుంది. అతడి తల ముందు భాగమంతా అతడికా పనిలో వున్న అనుభవాన్ని సూచిస్తున్నట్లుగా బట్టతలగా



# మొక్కితే దేవుడు

ఏడు కొండలెక్కి ఎట్టెటులోవచ్చి
ఎదుట పడగ మనసు కుదుట పడెను
అంతలోనె వింత ఆర్భాటములరొద
దేవ కలియుగేశ! తిరుమలేశ!

ఒకడు మెడను బట్టి ఒకడు భుజము తట్టి
నెట్టివెట్టనట్లు నెట్టిమొట్టి
పొమ్ము! పొమ్మటంచు పోద్రోలు చున్నారు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

ఒకటి రెండు గాదు ఓయబ్బ! మోపెడు
సందియముల మదిని పొందుపరచి
సుందరమ్మగు మోము చూచుచు మరచితి!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

ఎన్ని నాళ్ళ నుండి ఎందరు నావలె
మోసపోయినారు మ్రోల నిలిచి
మోసగించు పనుల మొనగాడవైనావు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

పూల మాల నొసగ పూజారి గోజారు
చీటి దెమ్మటంచు చీదరించు
రూకలేని పూజ రుచిలేని పాకమా?
దేవ కలియుగేశ! తిరుమలేశ!

చెట్టు కొక్క పూవు సేకరించినపుడు
కష్టమింత మదిని కలుగలేదు
కాసులడిగి నపుడె కలత చెందితినయ్యా
దేవ కలియుగేశ! తిరుమలేశ!

అడుగ వచ్చుడిగిన ఉడిగిన కాలాన
బిడ్డలంతొయింతొ పెట్టవచ్చు
నిత్య యౌవనుడవు నీకేల? ఈ యాట!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

పూట పూట బువ్వ ఓటి కుండను తిని
నాటకమ్ములాడు కోటి పతివి
ఎవరి కనులు గప్ప? ఈ బూటకమ్ములు?
దేవ కలియుగేశ! తిరుమలేశ!

సున్న మొక్కకంట వెన్న మరొక కంట
తండ్రి కుండదగునె? ధరణి యందు

మారిపోతున్నది. నేను అతనికి మా ధరల పట్టికలు వగైరా చూపించటం మొదలుపెట్టాను.

సింగినాదం ఆర్డరు ఫారం టైపు చేయించటానికి ముందు ఐటమ్స్ అన్నీ వరుసగా రాసి, రేటు, క్వాంటిటీ, ప్రైస్ అన్నీ రాసి టోటలు వేసి, డిస్కౌంటు %, సేల్సుటాక్సు, గ్రాండ్ టోటలు వేసి ఇమ్మని అడిగాడు. "నేను ఇంటి నుంచి వచ్చేటప్పుడు నా కాలిక్యులేటరు మర్చిపోయాను. ఓ సారి మీ దగ్గర కాలిక్యులేటరు వుంటే ఇవ్వండి" అనడిగాను సింగినాదంని కాస్త మొహమాటంగానే.

అంతే .. సింగినాదం జి.యమ్ రూమ్ వైపు పిచ్చి చూపులు చూడటం మొదలెట్టాడు. ఏమైందంటూ నేను అటే చూసాను.

"ఇంకా ఏమయిందంటూ అడుగుతున్నారా? ఇందాకట్నుంచి జరిగిన భాగోతం చూళ్ళేదా మా ఆఫీసులో?" అన్నాడతను.

నాకింకా ఏమీ అర్థం కాలేదు. సరేనని ఎట్లాగొట్లా కష్టపడి చేత్తోనే కాగితం మీద లెక్కలు వేసి, రాని (ఎప్పుడో పసితనంలో మర్చిపోయిన) ఎక్కాలు గుర్తు తెచ్చుకుంటూపర్చేజ్ ఆర్డరు ఫారం డ్రాఫ్టు పూర్తి చేసి సింగినాదం చేతికిచ్చాను.

అతను అది చదవకుండానే "ఇది మా జి.యమ్ గారు పూర్తిగా స్టడీ చేసి ఎప్రూవ్ చేసాక టైపు చేసి మీకు మేము ఆర్డరు ఇస్తాము" అని నా సంతకంతో తయారైన రఫ్ డ్రాఫ్టు జి.యమ్ రూమ్ లోకి పంపించాడు.

సరిగ్గా పన్నెండు గంటలు కొట్టగానే ప్యూన్ వచ్చి జి.యమ్ గారు పిలుస్తున్నారని చెప్పాడు. నేను జి.యమ్. గదిలోకి ప్రవేశించగానే ఏ.సి. చలికి కాళ్ళ లోంచి వణుకు లాంటిది కలిగింది. ఎప్పుడూ ఏ.సి. రూమ్‌లోకి తొంగిచూడకపోవటం వల్లనే అయుంటుంది.

నన్ను కూర్చోమని చెప్పి, నేను తయారుచేసిన డ్రాఫ్టు తాలూకు కాగితాలు చూస్తున్నాడు యమ్.ధర్మరాజు.

నేను ఆ గదిని పరిశీలనగా చూడటం మొదలెట్టాను. ఆయన టేబుల్ పక్కన చిన్న స్టూలు అందుబాటులోనే వుంది. వింత ఏమిటంటే ఆ స్టూలు మీద ఒక పెన్సిల్ రాక్‌లో ఈత బెత్తాలు అయిదారు కనబడ్డాయి నాకు. అప్పుడు ఆఫీసులో పర్చేజ్ మేనేజరు, మిగతా ఆఫీసర్లు ఆయన రూము వైపు వెర్రి చూపులు, బెదురు చూపులు ఎందుకు చూస్తున్నారో కాస్త కాస్త అర్థమవసాగింది.

నా ఆలోచనల కంతరాయం కలిగిస్తూ గదిలో పిడుగుపడింది. అదిరిపడి ఈ లోకంలో కొచ్చాను.

"ఇది రాసింది నువ్వేనా?" అంటూ ఆ కాగితం నా వైపు విసిరేసాడు. ఆర్డరు ఫారంలో చాలా చోట్ల ఎర్ర సిరాతో సున్నాలు కనపడినయి. అవి చూడగానే నాకర్థమయింది— నా కాలిక్యులేటరు ఇంట్లో మర్చిపోవటం వలన కాలిక్యులేటరు మిస్టేక్స్ ఆయన పట్టేసాడు.

"ఏం చదివావు" గాండ్రించింది సింహం.

"బి.కామ్ సార్" నీళ్ళు నమిలాను.

"క్లాసొచ్చిందా?"


"ఫస్టు క్లాసు సార్" కాలరు సర్దుకున్నాను ధైర్యంగా.

"ఎక్కౌంటెన్సీలో ఎన్ని మార్కులొచ్చాయి?" హుంకరించాడు.

నేను సిగ్గుపడుతూ నసిగాను "40% సార్"

"అందుకే అలా తగలడింది నీ కాలిక్యులేషను...బి.కామ్.చదివి ఇంత తప్పుల తడకతో లెక్కలు చేసావంటే, నీకు సామాన్యమైన శిక్ష సరిపోదు..."

## అబ్బాస్ జీవిత సంగ్రహం



అబ్బాస్ జననం: 1914 జూన్ 7వ తేదీన పానిపట్‌లో

పత్రికా వృత్తి: 1935లో బొంబాయి క్రానికల్‌లో సబ్- ఎడిటర్‌గా పత్రికా రచన ప్రారంభం. అంతకు ముందు విద్యాభ్యాస కాలంలోనే 'అలీఘర్ ఒపీనియన్' అనే చిన్న పత్రిక నడిపాడు.

లాస్ట్ పేజ్: 1940 నుంచి 'బ్లిట్జ్' పత్రికలో 'లాస్ట్ పేజ్'ని దాదాపు చనిపోయే వరకూ వ్రాశాడు.

సినిమాలు: 1940లో 'నయా సంసార్' చిత్రానికి రచనతో సినీ రంగ ప్రవేశం చేశారు. డాక్టర్ కొట్నీస్‌కి అమర్ కహానీ, ఆవారా, శ్రీ 420, బాబీ, రామ్ తేరీ గంగా మైలీ వరకు ఎన్నో చిత్రాలకు రచన చేశారు. సాత్ హిందూస్తానీ, దో బూంద్ పానీ, నక్సలైట్స్- మొదలైన చిత్రాలు నిర్మించారు. నయా సంసార్, ధర్తీకెలాల్ అబ్బాస్ అందించిన మంచి చిత్రాలు. 'శహర్ ఔర్ సప్నా' చిత్రానికి ఆయనకు రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది.

గ్రంథాలు: మొత్తం 70 గ్రంథాల వరకు వ్రాశారు వాటిలో రిటర్న్ ఆఫ్ రెడ్ రోజ్, ఇందిరా గాంధీ- సఫలతాకే వర్ష్, ఇంక్విలాబ్, ఐయామ్ నాట్ యాన్ ఐలెండ్ ముఖ్యమైనవి. ఎన్నో కథా సంపుటాలు ఆయన రచనలు రష్యన్, ఉక్రేనియన్ భాషలలోకి, ఇతర భారతీయ భాషలలోకి అనువదించబడినాయి.

గౌరవాలు, అవార్డులు: 1969లో పద్మశ్రీ ప్రదానం. 1964లో కార్లోవి వారి వలన చిత్రోత్సవంలో అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అవార్డు.

1969లో హర్యానా ప్రభుత్వంచే రోల్ ఆఫ్ ఆనర్- గౌరవం. నక్సలైట్స్ చిత్రానికి గాను ఇటలీ వెనిస్ చిత్రోత్సవంలో బంగారు పతకం.

ఇండో-సోవియెట్ సంబంధాల పెంపుదలకు, ప్రపంచ శాంతికి చేసిన కృషికిగాను సోవియెట్ అవార్డు.

అంతిమశ్వాస: 1987 జూన్ 1 బొంబాయిలో.

80 →

సమత సౌఖ్యమొసగ చాలదా భాగ్యంబు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

సన్నిధాన మందు సావకాశమ్ముగ
నిముసమైన మనసు నిలువలేదు
ఒకరి వెంట ఒకరు ఓర్పు పరీక్షించ
దేవ కలియుగేశ! తిరుమలేశ!

బయట పడితిగాని బయట పడక పోతి
నన్న బాధతోడ వున్న నేను
హుండి చుట్టె జనుల నిండుగా చూచితి
దేవ కలియుగేశ! తిరుమలేశ!

నిలువు దోపిడియని నిత్యార్చనమ్మని
వడ్డీ కాసులనుచు వరుస బెట్టి
గుంజు కొనుటలోని గూఢార్థమేమిరా?
దేవ కలియుగేశ! తిరుమలేశ!

అలుపు సొలుపు లేక అర్థనిమేషమ్ము!
పవలు రాత్రియనక పలు విధాల
రెక్కలాడినపుడె! డొక్కాడుచున్నది—
దేవ కలియుగేశ! తిరుమలేశ!

అట్టులున్న పుల్ల నిటుల వేయగపోవు
కాలు సేయ కదపు కర్మలేదు
కదలనందుకేమొ? కనకాభిషేకమ్మ!
దేవ కలియుగేశ! తిరుమలేశ!


కడుపులోని చల్ల కదలక కూర్చున్న
జనుల జాతకముల ఘనత చూడ
నిన్ను మించినారు నీ భావమేమిటో
దేవ కలియుగేశ! తిరుమలేశ!

కన్యలెందరొ భువి కట్న పిశాచమ్ము
వాత బడికి క్రుదుకె రోతయనిరి
నీకు మాత్రమిటుల నిత్య కళ్యాణమ్మ
దేవ కలియుగేశ! తిరుమలేశ!

పొంగలి పులిహోర పోళీలు దోసెలు
లడ్డు వదలవేమొ దుడ్డు కొరకు
చాలని కొదువల కు చక్కెర పొంగళ్ళు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

**పులికంటి కృష్ణారెడ్డి**

మూడు ప్రొద్దు లిటుల ముక్కు వరకు మెక్కి
ముద్దు ముచ్చటలను మునిగి తేలు
ఘనుల కంట బడవు కాలెడి కడుపులు
దేవ కలియుగేశ! తిరుమలేశ!




'ఓరి వీడి దుంపతెగిపోనూ...నేరకపోయి వచ్చాను ఆర్డరు తీసుకోవటానికి, ఇప్పుడేం శిక్ష వేస్తాడో ముండా కొడుకు! తిన్నగా బయటపడితే, ఇంక జన్మలో వీడి ముఖం మాడను......

"నువ్వు బయట్నించొచ్చావు కాబట్టి చాలా తేలికపాటి పనిష్మెంటేస్తాను. ఒక్కొక్క తప్పుకి పదేసి గుంజిళ్ళు తియి. ఆ తర్వాత మళ్ళీ ఈ లెక్కలు సరిచెయి. అప్పుడే నీకార్డరు ఇచ్చేది" అని పూర్తిచేసి ఇక కానివ్వమన్నట్లు మాసాడు నావైపు.

తప్పుతుందా రోట్లో తలపెట్టాక. ఇప్పుడు వెనక్కి వెళ్ళిపోతే నా చేతకానితనం బైట పడుతుంది. నిట్టూర్పు నణచుకుంటూ గుంజిళ్ళు తీసేసాను ఎలాగో...

ఆ తర్వాత తలొంచుకుని కాగితాలు అందుకుని "లెక్కలు వేయటానికి కాలిక్యులేటరు ఒకసారి ఇస్తారా సార్, నాది ఇంట్లో మర్చిపోయాను"అన్నాను బిక్క చచ్చిపోతూ.

అంతే, ఆ మాటతో అగ్నిహోత్రావధాన్లయి పోయాడు ముండాకొడుకు.

"ఏంటీ, నన్నే కాలిక్యులేటరు అడుగుతావా? నా సంగతి తెలుసుకోకుండానే వచ్చావా ఈ ఆఫీసుకి" అని బుసలు కొట్టసాగాడు. నాకు కళ్ళు తిరుగుతున్నట్లయింది. నేనన్న దాంట్లో తప్పేం వుందో అర్థం కాలేదు.

"ఈ కాలిక్యులేటర్లు వచ్చాక మనుషులు ఆలోచించటం మానేసారు. కూడికలు, తీసివేతలు కూడా మర్చిపోతున్నారు. అయిదు ప్లస్ అయిదు ఎంతంటే కాలిక్యులేటర్ లేకుండా గంట పడుతుంది చెప్పటానికి. మీ మెదళ్ళు పప్పుపడిపోయాయి, వీటి పుణ్యమా అని. అందుకే...నేను మాస్టాఫ్‌కి వేసే పనిష్మెంటే వేయాలనుకుంటున్నాను...ఒక గంటసేపు కోడిలా కూచోవాలి" దీనికి, గొంతుక్కూచుని, కాళ్ళ కిందనించి చేతులతో చెవులు పట్టుకోవాలి. స్కూళ్లలో పిల్లల చేత టీచర్లు అలా చేయిస్తారు .

నాకు కాళ్ళలోంచి వణుకు మొదలయి చలిజ్వరంగా మారుతున్నది...ఆ తర్వాత గంటకు నేను వంగిపోయిన నడుంతో, ఎర్రబడి, ఉబ్బిపోయిన కళ్ళతో బయటకు వస్తుంటే, స్టాఫ్ అంతా ముసిముసి నవ్వులు నవ్వుకో సాగారు.

●

